అర్హులందరికీ పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 15 నవంబరు, 2026 | పేజీలు : 06

లహూజీ సాల్వే సేవలు చిరస్మరణీయం

విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ప్రజాపక్షం/జైనూర్: మహనీయుడు క్రాంతివీర్ లహూజీ సాల్వే సేవలు చిరస్మరణీయమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పేర్కొన్నారు. శనివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని గణేశ్ నగర్ ఎస్సి కాలనీలో నిర్వహించిన క్రాంతివీర్ లహూజీ సాల్వే 292వ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. మాంగ్ సమాజ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు మావాలే దత్త మాంగ్‌తో కలిసి లహూజీ సాల్వే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ లహూజీ సాల్వే అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్నా అన్నబహు సాఠే కమిటీ సభ్యుల కోరిక మేరకు జైనూర్ మండల కేంద్రంలో క్రాంతి వీర్ లహూజీ సాల్వే విగ్రహ ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మహనీయులు చేసిన సేవలను భావితరాలకు తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కోవ లక్ష్మిని నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొడప ప్రకాష్, జైనూర్ సహకార సంఘం చైర్మన్ కొడప హన్ను పటేల్, ఉప సర్పంచ్ డోంగ్రే ప్రకాష్, అన్నా భహు సాఠే ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు దత్తరాజ్ గైక్వాడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరే విజయ్‌కుమార్ మాంగ్, మాజీ ఎంపిటిసి కుమ్ర భగవంతరావు, సర్పంచులు రాథోడ్ శ్రావణ్, ఆత్రం తులసి శంకర్, కుమ్ర యశోద కేశవరావు, మడావి కౌసల్య భీమ్రావు, జంగాం మాజీ సర్పంచ్ కుమ్ర శ్యామ్ రావు, నాయకులు గేదం లక్ష్మణ్, సతీష్, మోహన్‌బాబు, అయ్యూబ్ పటాన్, ఆత్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు

ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక



ప్రజాపక్షం/నిజామాబాద్ : రాష్ట్రస్థాయి క్రీడల్లో మంచి ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకరావలని జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు గడ్డం శ్రావణ్‌రెడ్డి తెలిపారు. 71వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక నిర్వహించామన్నారు. ఉమ్మడి జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా బాల బాలికల క్రీడాకారుల ఎంపికలను జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించటం జరిగింది. ఎంపికలకు ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపికలకు ముఖ్యఅతిథిగా జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు గడ్డం శ్రావణ్‌రెడ్డి విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో మంచి ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకరావలని బాల్‌బ్యాడ్మింటన్ క్రీడకు క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా జిల్లా సంఘం కృషి చేస్తుందని రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధిస్తుందన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22 నుంచి 24 వరకు కమలాపూర్ హైస్కూల్ హన్మకొండ జిల్లాలో జరిగే 71వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపిక కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, భాగ్యశ్రీ, షామేందర్, కార్తీక్, వ్యాయామ ఉపాధ్యాయులు నవీన, విజయలక్ష్మి పాల్గొన్నారు.

‘భారత్ సమ్మిట్’ను వ్యతిరేకిస్తూ

కరీంనగర్‌లో బిజెపి భారీ నిరసన

ప్రజాపక్షం/కరీంనగర్: హైదరాబాద్ వేదికగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ‘భారత్ సమ్మిట్’ను వ్యతిరేకిస్తూ కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున పట్టణంలోని తెలంగాణ చౌక్ లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం నేతృత్వంలో పెద్ద ఎత్తున చేరుకున్న నాయకులు, కార్యకర్తలు నల్లజెండాలు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమ్మిట్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకావడాన్ని నిరసిస్తూ బీజేపీ శ్రేణులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. దిష్టిబొమ్మలను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర పెనుగులాట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సుమారు గంటపాటు సాగిన ఈ ఆందోళనతో తెలంగాణ చౌక్ పరిసర ప్రాంతాల్లో నలువైపులా ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశంతో పాటు సుమారు 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నది ‘భారత్ సమ్మిట్’ కాదని, అది ‘దేశవ్యతిరేక సమ్మిట్’ అని ఆయన ఆరోపించారు.దేశ ప్రధానిని, దేశ అభివృద్ధిని అడ్డుకునే శక్తులకు, రాజ్యాంగబద్ధ సంస్థలను అగౌరవపరిచే వ్యక్తులకు హైదరాబాద్‌ను వేదికగా మార్చడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ సర్కార్, ప్రజల దృష్టిని మరల్చడానికి ఇలాంటి సదస్సుల పేరిట రాజకీయ డ్రామాలు ఆడుతోందని, విద్రోహ శక్తులను ఏకం చేసేందుకు వస్తున్న రాహుల్ గాంధీ రాకను దేశభక్తులంతా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వై. సునీల్ రావు, జిల్లా మాజీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట్ రెడ్డి, గుజ్జ శ్రీనివాస్ రావు, కనమళ్ళ గణపతి, ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్, ఎర్రబెల్లి సంపత్ రావు, గాజుల స్వప్న, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నబోయిన ఓదెలు, వాసాల రమేష్, జిల్లా కార్యదర్శులు గుంజెటి శివ, , కోల అశోక్, చెపూరి సత్యం, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఆకుల రాజేందర్, వివిధ మండలాల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాదాపూర్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/గన్నేరువరం : గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాదరి శ్రీనివాస్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. అనంతరం జరిగిన గ్రామ సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అని అన్నారు.పిల్లలంటే చాలా ప్రేమ అని ఆయన జన్మదినమైన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పిల్లలే దేశ భవిష్యత్ అని గ్రామంలోని ప్రతి చిన్నారి నాణ్యమైన విద్య, మంచి ఆరోగ్య, సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకుమంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్య, తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం వంటి విషయాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సహకారంతో మాదాపూర్‌ను అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ క్లెం అనిత, వార్డు సభ్యులు గోవిందు, సంతోష్, సంపతి మల్లేశ్వరి, భూపెల్లి రమేశ్, కత్తి శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, సీఏ బొల్లం లావణ్య, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు రేణుక, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో ప్రహరీ గోడ నిర్మాణం



ప్రజాపక్షం/మల్లాపూర్ : ఇందూర్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ నేతృత్వంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సాతారం గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ ఆలయంలో ఎంపీ నిధులు రెండు లక్షల రూపాయలు మంజూరు కాక ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించి నిధులు మంజూరి చేయించిన ఎంపీ ధర్మపురి అరవింద్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిషన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి , కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజారెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మల్లేష్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు తిరుపతి,నాయకులు ముత్యాల గంగారాజం,బిజెపి కార్యకర్తలు, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సెలెస్టియల్ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల పట్టణంలోని అశోక్‌నగర్‌లో సెలెస్టియల్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ బుర్ర రాధకృష్ణ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు వివిధ దేశభక్తి గీతాలకు నృత్యాలు ప్రదర్శించడంతో పాటు కోలాటాలు ఆడి ప్రేక్షకులను అలరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి సబ్జెక్ట్‌లను ఎంతో ఆత్మ విశ్వాసంతో నైపుణ్యంతో బోధించారు. ప్రార్థన కార్యక్రమం నుంచి తరగతి గదుల్లో పాఠాల బోధన వరకు నిజమైన ఉపాధ్యాయులుగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ నెహ్రూకు చిన్న పిల్లలంటే అమితమైన ప్రేమ ఉండేదని గులాబీ పువ్వు అంటే ఎంతో ఇష్టమని అందుకే పిల్లలు ఆయనను ప్రేమగా చాచా అని పిలిచేవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులుపాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీ పదేళ్లు ఏం చేసింది..?

ప్రజాపక్షం/గన్నేరువరం : రాష్ట్రంలో కరువు కాం గ్రెస్ ప్రభుత్వం వల్ల వచ్చిందంటూ విమర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీరుపై గన్నేరువరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కరువు కాంగ్రెస్ తెస్తే కరోనా బిఆర్ఎస్ తెచ్చిందా అని ప్రశ్నించారు.చెరువులు ఎండిపోయి మత్స్యకారులు ఇబ్బంది పడుతుంటే రసమయి స్విమ్మింగ్ పూల్ మాత్రం ఎందుకు ఎండడం లేదని నిలదీశారు. మత్స్యకారుల ఉసురు,గోస రసమయికి కచ్చితంగా తగులుతుందని అన్నారు. గతంలో మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు మంజూరైన రోడ్డు పనులను మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు అమ్ముకున్నారని ఆరోపించారు. మానకొండూర్ కు రావాల్సిన నిధులను హుజురాబాద్‌కు మళ్లించడంతోపాటు ఈటల రాజేందర్ హుజురాబాద్ నుంచి జమ్మికుంట వరకు రోడ్డు వేసుకున్నారని తెలిపారు. సొంత నియోజకవర్గానికి వచ్చిన రోడ్డును పక్క నియోజకవర్గానికి మళ్లించడం నీచమైన బుద్ధి కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసేముందు రసమయి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాతంగి శిరీష్ అనిల్, డైరెక్టర్లు దేశరాజ్ అనిల్, నందికొండ తిరుపతి రెడ్డి, మైసంపల్లి తిరుపతి, కొమ్మెర రవీందర్ రెడ్డి, ముసుకు ఉపేందర్, సర్పంచులు కర్నే చంద్రయ్య, గోపాల్, అంజి, మ్యాదరి శ్రీనివాస్, మార్గం మల్లేశం, క్లెం మల్లాపాల్గొన్నారు.

పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరు

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామ రైతులకు శుభవార్త అందింది. గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) జగిత్యాల వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరైంది.ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరు కావడంతో ధ రూర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు ఎ ంతో ప్రయోజనం చేకూరనుంది.ఇప్పటివరకు పండించి న ధాన్యాన్ని విక్రయించేందుకు ఇతర ప్రాంతాల్లోని కొ నుగోలు కేంద్రాలకు వెళ్లాల్సి రావడంతో రైతులు రవా ణా ఖర్చులు,సమయం వృథా వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికంగానే జగిత్యాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం అందుబాటులోకి రావడంతో రైతులకు ఈ ఇబ్బందులు తొలగనున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు పండించిన ధా న్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించుకునేందుకు అవకాశం కల్పించనున్నారు. ధాన్యం తరలింపు, విక్రయాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపడతామని చైర్మ న్ దామోదర్ రావు తెలిపారు. రైతులకు సకాలంలో కొ నుగోలు సేవలు అందించడంతో పాటు పారదర్శకంగా ధా న్యం సేకరణ జరిగేలా చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ధ రూర్ గ్రామానికి ధాన్యం కొనుగోలు కేంద్రం మం జూ రు చేయించడం పట్ల స్థానిక రైతు లు హర్షం వ్యక్తం చే స్తున్నారు.తమ గ్రామంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పా టు కావడం వల్ల ధాన్యం విక్రయా లు సులభత రం కా వ డంతో పాటు రవాణా భారం తగ్గుతుందని రైతులు ఆ శాభావం వ్యక్తం చేస్తున్నారు.

క్యారమ్స్ ఛాంపియన్‌ను సన్మానించిన జీఎంలు

ప్రజాపక్షం/రామగిరి : హైదరాబాద్ కు చెందిన ప్రముఖ క్యారమ్స్ క్రీడాకారుడు,భారతదేశంలో నంబర్ వన్ స్థానంలో, ప్రపంచ స్థాయిలో రెండవ ర్యాంకులో ఉన్న కొమురవెల్లి శ్రీనివాస్ ను శనివారం జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు శ్రీనివాస్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.క్యారమ్స్ క్రీడలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరుస్తూ భారతదేశానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు.క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే నిరంతర సాధన,క్రమశిక్షణ, పట్టుదల,అంకితభావం ఎంతో అవసరమని, శ్రీనివాస్ సాధించిన విజయాలు యువతకు, ముఖ్యంగా క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారికి స్ఫూర్తి దాయకమని తెలిపారు.సింగరేణి సంస్థ క్రీడలు, క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని,ప్రతిభ కలిగిన క్రీడాకారులను అభినందించడం ద్వారా మరింత మంది యువత క్రీడల వైపు ఆకర్షితులవుతారని జీఎంలు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా కొమురవెల్లి శ్రీనివాస్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ప్రపంచ స్థాయిలో భారతదేశ కీర్తి, ప్రతిష్ఠ లను నిలబెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం యం.రామ్మోహన్,ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు,ఏరియా ఇంజనీర్ ఏ.ఉదయ భాస్కర్, విభాగాధిపతులు ఎండి.అఫ్సర్ పాషా, ఎండి.ఆసిఫ్ యాసిన్,పి.రాజేశం, ప్రశాంత్ జీవన్, విక్రమ్ సీనియర్ క్రీడాకారుడు ముఖేష్ కుమార్ తో పాటు ఇతర అధికారులు,తదితరులు ఉన్నారు.

ప్రధాన రహదారిపై భారీ కొండచిలువ

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట నుండి ఓడేడ్ వెళ్లే ప్రధాన రహదారిపై భారీ కొండచిలువ సంచరించడం కలకలం రేపింది. మచ్చుపేట, మైదంబండ గ్రామాల మధ్య ఉన్న రహదారిపై రాత్రి వేళలో ఈ భారీ కొండచిలువ రోడ్డు దాటు తూ కనిపించింది.అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తు న్న ప్రయాణికులు, వాహనదారులు కొండచిలువ ను చూసి ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. కొండచిలువ రోడ్డు దాటి పక్కనేపొదల్లోకి వెళ్లే వరకు వాహనదారులు తమ వాహనాలను నిలిపివేశారు. అటవీ ప్రాంతంలో ఉండటంతో తరచూగా రోడ్డుపైకి వస్తున్నాయని, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

పారమితలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/కొత్తపల్లి : కరీంనగర్‌లోని పారమిత విద్యా సంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాంగణాలు విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళకళలాడాయి. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడంతోపాటు వారిలో ఆనందోత్సాహాలను నింపే లక్ష్యంతో పాఠశాల ప్రాంగణాల్లో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకోసం ఫుడ్ ఫెస్టివల్, క్విజ్ పోటీలు, వివిధ రకాల వినోదభరితమైన ఆటలు, సరదా కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో విజేలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, రాకేశ్, వియుఎం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, శ్రీకర్, గోపికృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి అన్నారు. శనివారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నెహ్రూ పార్క్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిందం కళచక్రపాణి మాట్లాడుతూ భారత దేశ తొలి ప్రధానిగా నెహ్రూ విశేష సేవలందించారన్నారు. నెహ్రూకి చిన్న పిల్లలంటే ఎంతో ప్రేమ అని పిల్లలు కూడా వారిని చాచా అని పిలిచేవారని అన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా ఎదుగుతారని వారే రేపటి తరానికి భవిష్యత్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు వేముల రాములు, దార్నం అరుణ లక్ష్మీ నారాయణ, ఎర్రం వెంకట్రాజ్యం, దొంతునేని కళ్యాణి అశోక్ రావు, కూర భాగ్యలక్ష్మీ దేవరాజ్, ఎలుక వెంకటేశం, అడిచెర్ల రూపసాయి కృష్ణ, బత్తుల రమేశ్, రిక్కమల్లే రజిత సంపత్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పాటి కుమార్ రాజు, మాజీ కౌన్సిలర్ రిక్కమల్లే సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌పై అవగాహన

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మేంగాని సమత తిరుపతి,ఉప సర్పంచ్ కూస తిరుపతి సహకారంతో కేకే ఎంటర్‌ప్రైజెస్,ఎస్‌బిఐ సంయుక్తంగా సోలార్ విద్యుత్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి ఇల్లు సోలార్ ఇల్లుగా మారి కరెంటు బిల్లుల భారం తగ్గాలని ఆకాంక్షించారు.కేకే ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధులు పి.శివ తేజ,జి.కుమార్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా జీరో డౌన్ పేమెంట్, రూ.78 వేల వరకు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ,ఎస్‌బిఐ ద్వారా తక్కువ వడ్డీకి సులభ వాయిదాల రుణ సదుపాయం లభిస్తుందన్నారు.16 ఏళ్ల అనుభవం ఉన్న తమ సంస్థ ద్వారా టాటా,అదాని,విక్రమ్ వంటి నాణ్యమైన సోలార్ ప్యానెల్స్‌ను అందిస్తున్నామని,30 ఏళ్ల పాటు ఉచిత విద్యుత్ పొందవచ్చని వివరించారు. అనంతరం గ్రామస్తుల సందేహాలను నివృత్తి చేసి,అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/రామగిరి ఃసింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,ఇంచార్జ్ సేవా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి నాగేశ్వరరావు అన్నారు.శనివారం సెంటినరీ కాలనీలోని సేవా భవన్ నందు టైలరింగ్, మగ్గం వర్క్స్, జ్యూట్ బ్యాగ్ తయారీ, మొదలగు విభాగాలలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,ఇంచార్జ్ సేవా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా,పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం సింగరేణి సేవా సమితి ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. ఇలాంటి ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి,ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి పి.రాజేశం, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ టి.ప్రీతి, సేవా కార్యదర్శి ఆర్.ఉమాదేవి, సేవా సమన్వయకర్త కె.సుధాకర్, సేవా సభ్యులు, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.



రేణుకతల్లి ఆలయంలో ఘనంగా గణపతిపూజలు



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : మండలంలోని స్థానిక గౌడసంక్షమ సంఘం శ్రీ ఎల్లమ్మ తల్లి నూతన ఆలయాన్ని రాతితో సుమారుగా మూడుకోట్ల వ్యయంతో నిర్మించిన ఆలయాన్ని సుందరీకరణ చేశారు. కాగ శనివారం అనగా 14 తేదిన గణపతిపూజ హోమం,15తేది మహాయాగం 16 తేదిన ఇతర విశేష హోమాలు, 16 తేది శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దివ్య విగ్రహప్రతిష్టాపన మహోత్సవం, 17 తేది మహిళలతో పెద్ద ఎత్తున బోనాలు తీయడం, 18 తేదిన సిద్ధోగం, రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు.

నేటి బాలలే దేశ భవిష్యత్..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలోని గొల్లపల్లి, హరిదాస్‌నగర్, దుమాల గ్రామాలలో పిల్లలకు భవిష్యత్ కార్యచరణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లల సమస్యలు,సౌకర్యాలపై చర్చించి బాలల దినోత్సవం రోజున గ్రామసభను విజయవంతం చేశారు. ఆయా సర్పంచ్‌ల అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. నేటి బాలల దేశ భవిష్యత్‌కు పునాది లాంటిదని అన్నారు. విద్యార్థుల సమస్యపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కోరారు. పాఠశాలల అభివృద్ధికి పనులకు పలు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చిర్రం నాగరాజు, కొండరమేష్‌గౌడ్, సోమారపు శరవిందు పాల్గొని పిల్లల గ్రామసభను విజయవంతం చేశారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

ప్రజాపక్షం/గొల్లపల్లి ఃజగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లొత్తునూర్ గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై ఓ ఎద్దు మృత్యువాత పడిని విషాద సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన రైతు సముల పెద్ద గంగారాం తన ఎద్దులు తన ఎద్దును పొలం వద్ద నేతకు తీసుకెళ్లారు.అక్కడ గడ్డి మేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు సమీపంలోని 11 కెవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు ఎద్దు తగలడంతో తీవ్ర విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది.వ్యవసాయ పనులకు ఎంతో ఆధారమైన ఎద్దు కళ్ళముందే మృతి చెందడంతో బాధిత రైతు గంగారాం కన్నీరు మున్నీరుగా విలపించారు.మృతిచెందిన ఎద్దు విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రేక్కాడితే గాని డొక్కాడని తమ కుటుంబానికి ఈ ఘటన తీరని నష్టాన్ని మిగిల్చిందని వాపోయారు.సంబంధిత విద్యుత్ మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు వెంటనే స్పందించి బాధిత రైతుకు తగిన నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని గంగారంతో పాటు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కాచాపూర్‌లో బాలల ప్రత్యేక గ్రామసభ

ప్రజాపక్షం/శంకరపట్నం: మండల పరిధిలోని కాచాపూర్ గ్రామంలో శనివారం బాలల ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఊకంటి మాధవిమధుకర్ మాట్లాడుతూ బాలల హక్కులు, సంరక్షణ, సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకోవాలని ఈ ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశామన్నారు. బాలల సంరక్షణ, హక్కుల పరిరక్షణ, బాలల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రతి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.పిల్లలకు పౌష్టికాహారం అందించడం,ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను మరింత పెంచడం, పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెడతాం అని ఆమె అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి.ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామన్నారు.బాలికల విద్యకు ప్రాధాన్యత ఇస్తాం. బాల కార్మికత్వం,బాల్య వివాహాలు,బాలలపై జరిగే వేదింపులను గ్రామంలో పూర్తిగా అరికడతామన్నారు.బాలల ఆరోగ్యం, విద్య, పోషణ, భద్రత,సమాన అవకాశాలు కల్పించడం ద్వారా బాలలకు అనుకూలమైన ఆదర్శ గ్రామంగా కాచాపూర్‌ను తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం అని అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంపత్, ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి,దామోదర్ రావు,రాజరత్నం, అంగన్వాడి టీచర్ శారద, వార్డు సభ్యులు మాతంగి లలిత, తిరుమల, స్వరూప, ఊకంటి రవి, ఐలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.**



ప్రతి పేద కుటుంబానికి అండగా కాంగ్రెస్

ప్రజాపక్షం/రామడుగు: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటూ ఆదుకుంటుందని రామడుగు సింగిల్ విండో చైర్మన్ కోల రమేశ్ అన్నారు. మండలంలోని షానగర్, కిష్టాపూర్ గ్రామాల్లో స్మార్ట్‌కార్డు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన షానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంచడం కోసం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాల గుర్తింపు కోసం ఒకే కార్డు విధానం ప్రవేశపెట్టడం కోసమే స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విడతల వారిగా ప్రతి ఒక్కరికీ సొంత ఇళ్లు కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు చాయలు ఏర్పడుతున్నాయని వాటిని ఎదుర్కోవడం కోసం ప్రజలంతా అప్రమత్తంగా ఉండి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. విబిజిరామ్‌జి పథకం సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందే విధంగా గ్రామంలోని పనులను గుర్తించి గ్రామ అభివృద్ధికి సైతం తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు వేల్పుల మల్లేశం, మాజీ సర్పంచులు సైండ్ల నర్సింగం, గునుకొండ అశోక్ కుమార్, ఉప సర్పంచులు చిరుత అంజయ్య, నాయకులు నేరేళ్ల అంజనేయులు, జిపిఓ మహేశ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ పాల్గొన్నారు.**



లక్ష్మీ పూర్ గ్రామపంచాయతీలో వినూత్న కార్యక్రమం

-ప్రజాపక్షం/గొల్లపల్లి ఃనేటి చిన్నారులే రేపటి నాయకులు అనే స్ఫూర్తితో బాలల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామపంచాయతీలో ఒక ప్రత్యేక వినూత్న కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా నేటి చిన్నారులే రేపటి పౌరులు,నాయకులు అనే ఉద్దేశంతో గ్రామపంచాయతీలోని సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి స్థానాల్లో చిన్నారులను కూర్చోబెట్టి,వారికి ఒకరోజు ప్రత్యేక గ్రామ పాలన బాధ్యతలను సరదాగా,అవగాహనతో పరిచయం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే పిల్లల్లో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను వెలికి తీయడం,ప్రజాసేవ పట్ల ఆసక్తిని పెంచడం,అలాగే తమ ఊరి అభివృద్ధిపై అవగాహన పెంపొందించడమే ఈ చిన్న ప్రయత్నం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.పిల్లల ఊహలకు,కలలకు సరైన బాటలు వేస్తూ వారిని ఉత్తమ భవిష్యత్తు వైపు నడిపించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామంలోని చిన్నారులందరికీ సర్పంచ్ కాసం రాజశేఖర్ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసం రాజశేఖర్,ఉప సర్పంచ్ సంగేం రజిత తిరుపతి,పంచాయతీ కార్యదర్శి జీవన్,అంగన్వాడి టీచర్లు స్వప్న,తిరుమల,ఆశ కార్యకర్తలు లక్ష్మి,రాధ,వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



బాధితుడికి మంత్రి శ్రీధర్ బాబు భరోసా



ప్రజాపక్షం/ముత్తారం : అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దామ అంజికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండగా నిలిచారు. బాధితుడి కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు వెంటనే స్పందించిన మంత్రి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2 లక్షల 50 వేల విలువైన ఎల్‌వోసీ మంజూరు చేయించారు.హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన సహాయకులు ఈ పత్రాలను బాధితుడి కుటుంబానికి అందజేశారు. కష్టకాలంలో ఆదుకున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడి చొప్పరి సదానందం కి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీకి అలాగే గ్రామ సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ఉపేందర్ లకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షుడు

ప్రజాపక్షం/ముత్తారం: రామగిరి మండలం, రామయ్యపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆరెల్లి కొమురయ్య గౌడ్ తల్లి ఆరెల్లి గట్టుమల్లు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి,వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేసి వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో అడవి శ్రీరాంపూర్ ఉపసర్పంచ్ అనవేని హరిత తిరుపతి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్,గట్టు సదయ్య,వార్డు సభ్యుడు వీరబోని అజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్ అర్హత లేకుండా క్లినిక్ నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాపక్షం/వీణవంక ఃవీణవంక మండల కేంద్రంలో ఎంబిబిఎస్ అర్హత లేకుండా క్లినిక్ నిర్వహిస్తూ ప్రజలకు అల్లోపతి వైద్యం అందిస్తున్న మహమ్మద్ అన్వర్ పాషాపై పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్, డ్రగ్ కంట్రోల్ అధికారుల ఆకస్మిక తనిఖీలలో వీణవంక బస్టాండ్ సమీపంలో కె.బి క్లినిక్‌లో ఎంబిబిఎస్ అర్హత లేకుండానే అన్వర్ పాషా రోగులకు అల్లోపతి వైద్యం చేస్తూ మందులు సూచిస్తున్నట్లు గుర్తించారు. దీనిపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ దండెం లాలయ్య కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీణవంక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగింది.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి

ప్రజాపక్షం/రామగిరి ఃరామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లలే దేశ భవిష్యత్తు అని,వారి ఎదుగుదలే సమాజ అభివృద్ధికి పునాది అని అన్నారు.ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు, వారి అభిరుచులు,ఆసక్తులు, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంపై ఉందన్నారు. బాల కార్మిక వ్యవస్థకు దూరంగా ఉంచి ప్రతి బిడ్డ బడికి వెళ్లేలా చూడాలని సూచించారు. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా పిల్లలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.బాలల సంతోషకరమైన బాల్యం, సురక్షితమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ సమిష్టిగా కృషి చేయాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పులేటి ప్రదీప్,ఫీల్డ్ అసిస్టెంట్ కొమురయ్య, వార్డు సభ్యులు,ఆశ వర్కర్లు,అంగన్వాడి టీచర్లు,చిన్నారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం / జైనూర్ : బాలలే దేశ భవిష్యత్తు అని, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని మర్లవాయి సర్పంచ్ కనక ప్రతిభ పిలుపునిచ్చారు. శనివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మర్లవాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలను సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఉపసర్పంచ్ రాజేశ్వర్, వార్డు సభ్యులు రాజు, పుల్లబ్బాయి, పార్వతి, సార్జాబాయి, దర్యావంతి, సార్మేడి గేడం గణపత్, అంగన్‌వాడీ టీచర్ నేతు బాయి, ఉపాధ్యాయులు హన్మంతరావు, చంద్రబాన్, గ్రామస్తులు అడా సోనేరావు, ఆనందరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం

ఆకుల రాజు, అలుగువెల్లి రమేష్ రెడ్డి

ప్రజాపక్షం / మంచిర్యాల: వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, ప్రధాన కార్యదర్శి అలుగువెల్లి రమేష్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎం కన్వెన్షన్ హాల్‌లో సభ్యులు రహస్య బ్యాలెట్ పద్ధతిన కొత్త కమిటీని ఎన్నుకున్నారు. మధ్యాహ్నం ఓటింగ్ జరగగా, రాత్రి 12 గంటల సమయంలో ఫలితాలు వెల్లడయ్యాయి. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా పిట్ట రవీందర్, బోనగిరి కుమారస్వామి, ముద్దెల సంజీవ్, ట్రెజరర్‌గా నేరేళ్ల రమేష్, జాయింట్ సెక్రెటరీలుగా బచ్చల సుభాష్, మేడ మురళీధర్, సాదుల ఉదయ్ కుమార్, వొజ్జల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే ఇసి మెంబర్లుగా అర్షనపల్లి రాజేష్, ఆవుల శ్రీధర్, భూపతి రవి, దండబోయిన భాస్కర్, దొంత మల్ల రాజన్న, జానపట్ల శ్రీధర్, మల్యాల సంతోష్ కుమార్, మంతెన సమ్మయ్య, ఓరుగంటి సత్యనారాయణ, కాదాసీ శ్రీధర్, కారుకూరి సదానందం, కొత్త కిరణ్‌కుమార్, కె. నారాయణరెడ్డి, సిహెచ్ జనార్ధన్ ఏకగ్రీవమయ్యారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు, బస్, రైల్వే పాస్‌లు, బీమా సౌకర్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

మానవత్వం చాటిన రెంజల్ సర్పంచ్ ఫోరం

రూ.1.50 లక్షల ఆర్థిక సాయం



ప్రజాపక్షం/నిజామాబాద్ : అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తోటి సర్పంచ్‌కు రూ.1.50 లక్షల ఆర్థిక సాయం చేసి రెంజల్ సర్పంచ్‌ల ఫోరం మానవత్వం చాటుకున్నారు. హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న తోటి సర్పంచ్, కిసాన్ తండా గ్రామసర్పంచ్ విజయ్‌కు రెంజల్ మండల సర్పంచ్‌ల ఫోరం సభ్యులు పరామర్శించారు. వైద్య ఖర్చులు అధికమవుతున్న నేపథ్యంలో మండల సర్పంచ్‌ల ఫోరం తరపున విజయ్ కుటుంబానికి రూ.1.50 లక్షల ఆర్థిక సాయంగా అందజేసి వారి ఉదారతను చాటుకున్నారు. వారి కుటుంబానికి భవిష్యత్తులో కూడా ఎలాంటి సాయం అవసరమైనా తమ వంతు సహకార మందిస్తామని సర్పంచ్ హామీనిచ్చారు. అదేవిధంగా జిల్లా సర్పంచ్‌ల ఫోరం సభ్యులతో రేపు మాట్లాడి వారి తరపున కూడా మరింత ఆర్థిక సాయమందించేలా కృషి చేస్తామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా విజయ్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావలని అందరం కలిసి భగవంతుడిని పూజించారు. కష్టకాలంలో తోటి సర్పంచ్ కుటుంబానికి అండగా నిలవడం మనందరి బాధ్యత అన్నారు. సర్పంచ్‌లు సుహాసినీ నితిన్, యోగేష్, నర్సవ్వ, భానుచందర్, సుమాజాదవ్ రాజ్, మాధవ్, మల్లేష్‌లు విజయ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో సెంట్రల్ పర్చేసింగ్, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలి

ఎస్ఎఫ్ఐ రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్



ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ఎఫ్‌ఆర్‌ఎస్‌తో విద్యార్థులకు, హాస్టల్ వార్డెన్లపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని, మెస్ చార్జీలు ఎగ్గొట్టే కుట్రను రేవంత్‌రెడ్డి సర్కార్ మానుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విష్ణేష్ అన్నారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి రాచకొండ విష్ణేష్ అన్నారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష రాలు దీపిక అధ్యక్షతన రౌండ్ సమావేశంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ఓ, ఏఐఎఫ్‌డిఎస్‌ఓ, బివిఎం విద్యార్థి సంఘాల నేతలు పాల్గొని సలహాలు, సూచనలు అందించారు. సంక్షేమ హాస్టళ్లలో సెంట్రల్ పర్చేసింగ్ ఎఫ్‌ఆర్‌ఎస్ విధానం రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ 5 విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందడం లేదని, ఎఫ్‌ఆర్‌ఎస్‌తో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుబోధ్, పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఏఐఎఫ్‌డిఎస్‌ఓ జాతీయ కన్వీనర్ మైత్రి రాజశేఖర్, బివిఎం తెలంగాణ కో ఆర్డినేటర్ శ్రీధర్ బట్టు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ఏఐఎస్ఎఫ్‌గర్ల్స్ కన్వీనర్ హాసిని, పిడిఎస్ఓ నగర ఉపాధ్యక్షులు శ్రీకర్, బివిఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్, నాగరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి వివాదంలో మహిళకు బెదిరింపులు

ఆస్తి వివాదంలో మహిళకు బెదిరింపులు



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : తన బావ మంద జనార్ధన్, బిజెపి భరత్‌రెడ్డి తనను చంపుతామని బెదిరిస్తున్నారని సిపిఐ పార్టీ నవీపేట్ మండల బాధ్యులు మంద స్వరూపరాణి ఆరోపించారు. శనివారం నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుదాకర్, కార్యదర్శి వర్గ సభ్యులు వై.ఓమయ్య, జిల్లా నాయకులు వై. రాజిరెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు నవీపేట్‌లో ఉమ్మడి ఆస్తిగా మూడెకరాల ఒక గుంట వ్యవసాయ భూమి, నవీపేట్ బస్టాండ్ పక్కన మడిగెలు ఉన్నాయని, 2019లో పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం బస్టాండ్‌లోని రెండు మడిగెల్లో చెరొకటి మాకు రావడం జరిగిందన్నారు. తన వాటాకు వచ్చిన మడిగెను 2019 నుండి కిరాయికి ఇచ్చుకుంటు జీవనం సాగిస్తున్నాం. ఇటీవల ఆ మడిగెలో ఉన్న బంగారం వ్యాపారి దుర్గా సింగ్ ఖాళీ చేయడంతో టిఫిన్ సెంటర్ వారికి ఇద్దామని శుభ్రం చేస్తుండగా, మా బావ అయిన మంద జనార్ధన్ ఈ మడిగె కూడా నాదే. 2019 ఒప్పందం తప్పు అంటూ గ్రామ పంచాయతీలో నాపై దాడిచేశాడు. అనంతరం మంద జనార్ధన్, బిజెపి భరత్‌రెడ్డి ఆయన అనుచరులతో కలిసి నా మడిగె వద్దకు వచ్చి నన్ను బెదిరించారు. కిరాయికి వచ్చే వారిని బెదిరిస్తూ, నన్ను, నా భర్త మంద శ్రీనివాస్‌ను చంపుతామని బెదిరిస్తున్నారు. ఇప్పటికే నవీపేట్ పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇచ్చినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ సిపి చొరవ చూపి తమ కుటుంబానికి న్యాయం చేసి, ప్రాణ రక్షణ కల్పించాలని స్వరూపరాణి విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బిజెపి నాయకుల అక్రమ అరెస్టులపై ఆగ్రహం



ప్రజాపక్షం / మంచిర్యాల: పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని బిజెపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి మండిపడ్డారు. భారత్ సమ్మిట్‌కు వ్యతిరేకంగా బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శనివారం బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. దీంతో చెన్నూరులో వెంకటేశ్వర్ గౌడ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో పాటు, మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో నిరసనకు సిద్ధమైన బిజెపి నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిందన్నారు. ఆ హక్కును కాలరాస్తూ అక్రమ అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష నాయకులను భయభ్రాంతులకు గురిచేయడం మానుకోవాలని, అరెస్టు చేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ విధానాలపై బిజెపి నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

మంచినీటి వృథాపై పంచాయతీ కార్యదర్శిపై చర్యలు

ప్రజాపక్షం/ఆదిలాబాద్: భోరజ్ మండలం బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల పాటు మంచినీటి ట్యాంకు నిండి వందలాది లీటర్ల నీరు వృథాగా పోయింది. గ్రామస్థుల సమాచారంతో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముడుపు ప్రభాకర్ రెడ్డి స్పందించి మోటారును బంద్ చేయించారు. కరువు పరిస్థితుల్లో నీటిని వృథా చేయడం దారుణమని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన బాలాపూర్ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశారు.

భూవివాదంతో పీచర పంచాయతీ భవన నిర్మాణం నిలుపుదల

ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండలం పీచర గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం అటవీ శాఖ అభ్యంతరం కారణంగా నిలిచిపోయింది. శనివారం సిరిచెల్మ కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాస్ గ్రామాన్ని సందర్శించి సర్వే నంబర్ 7 భూమి అటవీ శాఖకు చెందిందని తెలిపారు. రెవెన్యూ అధికారులు కేటాయించిన ఈ స్థలంపై అటవీ శాఖ అడ్డుకోవడం పట్ల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ, అటవీ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్ బైరి లింగవ్వ రాజేందర్, గ్రామస్థులు కోరారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/నేరడిగొండ: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నేరడిగొండ మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో తెలంగాణ హ్యూమన్ రైట్స్ స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ అమృత్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ చైర్మన్ డా.ఎన్.ఆర్.రమణ, హెచ్ఎం మీనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి

ప్రజాపక్షం/ఆర్మూర్ : మండలంలోని 14 గ్రామాల్లో భారత తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ దివాస్ వేడుకలు

ప్రజాపక్షం/బాల్కొండ : మండలంలోని బోదేపల్లి గ్రామంలోని దుబ్బ అంగన్‌వాడీ కేంద్రంలో జనజాతీయ గౌరవ దివస్‌ను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు, కార్యకర్తలు సునీత, ఆయమ్మ, రాజిని పాల్గొన్నారు. బాలింతలు, గర్భిణులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారన్నారు.

టియుడబ్ల్యుజె జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అవినాష్ భూమన్న ఎన్నిక



ప్రజాపక్షం / జైపూర్: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజె–ఐజెయు) జిల్లా కార్యవర్గ సభ్యుడిగా జైపూర్ మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, జైపూర్ జర్నలిస్టు జెఏసి చైర్మన్ దుస్స అవినాష్ భూమన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మంచిర్యాలలో నిర్వహించిన టియుడబ్ల్యుజె–ఐజెయు జిల్లా ఎన్నికల్లో ఈ నియామకం జరిగింది. ఇదే ఎన్నికల్లో సాక్షి ఉమ్మడి జిల్లా బ్యూరో రాజు జిల్లా అధ్యక్షుడిగా, మంచిర్యాలకు చెందిన సీనియర్ జర్నలిస్టు రమేష్‌రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారుజర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, సంక్షేమం కోసం అవినాష్ భూమన్న చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ బాధ్యత దక్కిందని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో జైపూర్ జర్నలిస్టుల సమస్యలను బలంగా వినిపించడంతో పాటు ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, ప్రెస్ భవనం వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న యూనియన్ నాయకత్వానికి, జిల్లా, మండల జర్నలిస్టులకు అవినాష్ భూమన్న కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

ఫుడ్ ఫెస్టివల్

ప్రజాపక్షం/బోధ్ : బోధ్ మండల కేంద్రం లోని స్థానిక యూటర్న్ స్కూల్లో బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు.విద్యార్థులందరూ స్వయంగా వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసుకోవచ్చు వాటిని ఏ విధంగా తయారు చేశారో విద్యార్థులకు వివరించడం జరిగింది.యూ టర్న్ ప్రిన్సిపాల్ అల్లం సాయి కృష్ణ ఉపాధ్యాయులు గురుమూర్తి రవితేజ,విద్యార్థులు పాల్గొన్నారు.

కదులుతున్న కారులో మంటలు మెకానిక్‌కు తీవ్ర గాయాలు!

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ పట్టణంలో కదులుతున్న వ్యాగనార్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి మెకానిక్ తీవ్రంగా గాయపడిన ఘటన కలకలం రేపింది. సోఫీనగర్ సమీపంలో శనివారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. నటరాజ్‌నగర్ కాలనీకి చెందిన రవి అనే మెకానిక్ కారులో వెళ్తుండగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.క్షణాల్లోనే మంటలు కారంతా వ్యాపించడంతో రవికి తీవ్ర గాయాలయ్యాయి.అప్రమత్తమైన ఆయన కారు నుంచి బయటకు రావడంతో ప్రాణాపాయం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది.తీవ్రంగా గాయపడిన రవిని 108 అంబులెన్స్‌లో నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించినట్లు సమాచారం. కారులో మంటలు చెలరేగడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు!

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు వివిధ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా పాఠశాలల విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి వారిలో పఠనాసక్తి, సృజనాత్మకత, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టారు.వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో భాగంగా తొలి రోజున బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. అదేవిధంగా గ్రంథాలయ ఉద్యమకారులను,గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్.ఆర్. రంగనాథన్‌ను గుర్తుచేసుకుంటూ నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కృతిన్ కుమార్ పాల్గొన్నారు. సమాజంలో పుస్తక పఠనం పాత్ర, విద్యార్థుల విజ్ఞానాభివృద్ధిలో గ్రంథాలయాల సేవల గురించి వివరించారు. వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలను చదవాలని, పఠన అలవాటును జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.గ్రంథాలయ అధికారులు పి. విజయశ్రీ, ఎన్. సునీత, బి. లెనిన్, డి.బాబు రావు,కే.భోజమ్మ, మంజుల, ఎం. శ్రీకన్య,గ్రంథాలయ సహాయకులు శ్వేత,పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవ ర్యాలీ

ప్రజాపక్షం/భైంసా : భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు మధుమేహ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు సూచిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ యు.కాశీనాథ్ పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో మధుమేహ వ్యాధిపై అవగాహన లేక చాలామంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అలాంటివారు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు.అంతేకాకుండా మధుమేహానికి సంబంధించిన మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ప్రతి ఏటా ప్రజలకు మధుమేహం వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తున్న గురుకృపా కళాశాలను అభినందించారు. అనంతరం భైంసా ఏరియా ఆసుపత్రి ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ సురేష్ అల్లాడి మాట్లాడుతూ చాలా మంది మానసిక ఒత్తిడి కారణంగా కూడా



డయాబెటిస్ వ్యాధికి గురవుతున్నారని తెలిపారు.సరైన పోషకాహారం,ప్రతినిత్యం వ్యాయామం చేయడం వల్ల మధుమేహ వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ర్యాలీలో భైంసా సిఐ సాయికుమార్ పాల్గొని మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాయి నాథ్,అధ్యాపకులు సూర్యకాంత్,ప్రవళిక,కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,వైద్య సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి పనులకు ఏలేటి శ్రీకారం

మహిళా సంఘాలకు భవనాలు,బాలికల విద్యకు ప్రోత్సాహం!

ప్రజాపక్షం/నర్సాపూర్ జి : నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం నర్సాపూర్‌జి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.గ్రామంలో మహిళా సంఘాల భవనాలను ప్రారంభించడంతో పాటు, నర్సాపూర్ మండల కేంద్రంలో బాలికల విద్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విద్యార్థినులను సన్మానించి,నూతనంగా మంజూరైన పింఛన్ల ఉత్తర్వులను లబ్ధిదారులకు అందజేశారు.

రాంపూర్‌లో మహిళా సంఘాల భవనాల ప్రారంభం : రాంపూర్ గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమాఖ్య (వీఓ) భవనాలను,వీఓ షెడ్లను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.అలాగే రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు గోదాముల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని గ్రామ అభివృద్ధి, మహిళా సంఘాల బలోపేతం, మహిళల ఆర్థిక స్వావలంబనకు సంబంధించిన అంశాలపై చర్చించారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నోళ్ల విజయలక్ష్మి ప్రవీణ్, ఉప సర్పంచ్ కమ్రుద్దీన్, వార్డు సభ్యులు నరేష్, బీజేపీ నాయకులు ఠాకూర్ అర్జున్, మహిపాల్, సీనియర్ నాయకులు రమణ రెడ్డి,ముత్యం రెడ్డి, జమాల్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, అనిల్, గోవర్ధన్, శ్రీనివాస్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యకు రూ.56.85 లక్షలు : నర్సాపూర్‌జి మండల కేంద్రంలోని కేజీబీవీ గురుకుల పాఠశాలలో రూ.56.85 లక్షల వ్యయంతో నిర్మించనున్న బాలికల విద్యాలయ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి టాపర్లుగా నిలిచిన కావేరి (ఎంపీసీ), కీర్తన (బైపీసీ) విద్యార్థినులను శాలువాలతో సత్కరించి అభినందించారు.విద్యార్థినులు సాధించిన విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇంద్రకరణ్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రభాకర్, వార్డు సభ్యులు శంకర్,మజర్,బీజేపీ మండల అధ్యక్షుడు నరేందర్, సర్పంచులు ప్రవీణ్, శ్రీధర్ రెడ్డి,అరుణ్ లాల్,ప్రశాంత్, బీజేపీ నాయకులు అర్జున్,మహిపాల్ తదితరులు,అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



గురుశ్రేష్ఠ అవార్డులతో ఉపాధ్యాయులకు ఘన సత్కారం!

మున్సిపల్ చైర్‌పర్సన్ అప్పాల కావ్య

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని ఆర్.కె. ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన గురుశ్రేష్ఠ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ అవార్డులతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి నిర్మల్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి అప్పాల కావ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి వెలకట్టలేనిదని అన్నారు. విద్యాబోధనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని కొనియాడారు.విద్యార్థుల జీవితాల్లో గురువులు చూపించే మార్గం ఎంతో గొప్పదని, వారి బోధనలు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి పునాదిగా నిలుస్తాయని తెలిపారు.విద్యారంగ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గురుశ్రేష్ఠ అవార్డులతో సత్కరించడం అభినందనీయమన్నారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఉపాధ్యాయుల సేవలను గుర్తించడం ద్వారా వారిలో మరింత ప్రోత్సాహం, బాధ్యత పెరుగుతుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్పీ రాజు,కత్తి నరేందర్,మాజీ కౌన్సిలర్ తోట నర్సయ్య,ట్రస్మా జిల్లా ప్రతినిధులు,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు,ఉపాధ్యాయులు,విద్యారంగ ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.



భూముల ఈ సర్వే పనుల పరిశీలన

పొరపాట్లకు తావివ్వొద్దని అధికారుల ఆదేశం

ప్రజాపక్షం/పెంబి : పెంబి మండలం ఇటికల్ గ్రామంలో కొనసాగుతున్న భూముల ఈ సర్వే పనులను నిర్మల్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆధునిక సర్వే పరికరాల ద్వారా భూముల కొలతలు తీసుకుంటున్న తీరును ఆయన తనిఖీ చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భూముల కొలతల్లో ఏమాత్రం పొరపాట్లకు తావివ్వకుండా అత్యంత జాగ్రత్తగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు.రికార్డులను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్లు శ్రీనివాస్,రాజేష్, జీపీవోలు నాగయ్య,భూలక్ష్మి,రమేష్ మరియు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో నెహ్రూ సేవలు చిరస్మరణీయం

-ప్రజాపక్షం/బోధ్ : భారతదేశ తొలి ప్రధానమంత్రి,భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను బోధ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నెహ్రూ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు విద్య, విజ్ఞాన, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఆయన బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు.ఆధునిక భారత నిర్మాణంలో నెహ్రూ పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.ఆయన ఆశయాలు,ప్రజాస్వామ్య విలువలు,లౌకికవాద స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ గొర్ల రాజు యాదవ్,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మె మహేందర్,బోధ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి,మాజీ సర్పంచ్ మెరుగు నరసింహ దాస్, పీఏసీ సభ్యులు మహమ్మద్,మండల మైనారిటీ అధ్యక్షుడు షేక్ అలీం,రహీముద్దీన్,వార్డు సభ్యులు షేక్ షకీర్, సన్నీ రెడ్డి,పద్మారావు,తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి పెన్షన్ అందించాలి

ప్రజా పక్షం /దిలావర్ పూర్ : మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్ మంజూరు ఉత్తర్వుల పత్రాలను బీజేఎల్పీ నేత,నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 260 పెన్షన్ దరఖాస్తులు రాగా 230 దరఖాస్తుల కు ప్రోసిడింగ్ రావడం జరిగిందని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి పెన్షన్ మంజూరు చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని నిలదీస్తానని 360 డిగ్రీ పెన్షన్ల సర్వే నిర్వహించి కోత విధించడం జరిగిందని ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోవర్ధన్,మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి,రమణ రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్,బీజేపీ మండల అధ్యక్షులు నర్సా రెడ్డి,సర్పంచులు రోజా, రమ్య, చందు,శంకర్ రెడ్డి,శీలత సాయన్న, మల్లేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి,విక్రమ్, దీక్షిత్, శీను,టికజి, సందీప్ గౌడ్,మాజీ ఎంపీటీసీ రమణ,రాజు, ఉదయ్, సత్యనారాయణ గౌడ్,సంబంధిత అధికారులు,తదితరులు,పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన మాజీ ఎమ్మెల్యే

ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లీ గ్రామంలోని రాపతి భోజవ్వ వెన్నుపూసతో అనారోగ్యానికి గురికావడంతో గతంలో రెండు లక్షల 50 వేలు ప్రస్తుతం రెండు లక్షల 50 వేలు మొత్తం 5 లక్షలు సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎల్ఓసి అందజేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ కు కృతజ్ఞతలు తెలిపారు.మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,గన్ను నర్సారెడ్డి,పాషా సాయిప్రసాద్ రాజన్న,కార్యకర్తలు, పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా కాట్రేవుల కుమార్

ప్రజాపక్షం/చిట్యాల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యదర్శిగా చిట్యాల మండలం గోపాలపురం గ్రామానికి చెందిన ఉద్యమకారుడు కాట్రేవుల కుమార్ నియమితులయ్యారు. ఆయన నియామకం పట్ల పలువురు ఉద్యమకారులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల సాధనకు కృషి చేస్తానని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని పేర్కొన్నారు.

గ్రీన్‌వుడ్ పాఠశాలలో బాలల దినోత్సవం

ప్రజాపక్షం/మహాదేవపూర్;బాలల హక్కులు,విద్య,ఆరోగ్యం,భవిశ్యత్తుపై అవగాహన కల్పించడమే లొక్యమని పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలోవిద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో బాలల దినోత్సవానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పిల్లల హక్కులు వారి విద్య ఆరోగ్యం భవిశ్యత్తు గురించి సవాళ్లను గుర్తించి వారికి మంచి ప్రగతిని అందించాలనే ఆలోచనను ముందుకు తీసుకెళ్లడం బాలల దినోత్సవ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ రాజ్ కుమార్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డిసంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడి ఎన్నిక

ప్రజాపక్షం/గోవిందరావుపేట: మండల రెడ్డి సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యం లో చల్వాయి సోమలగడ్డ క్రాస్ పరిధిలో ఉన్న పి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు కొమురెల్లి భూమిరెడ్డి ఎన్నికల పరిశీలకులుగా బద్దం సుదర్శన్ రెడ్డి,రెడ్డి వాసుదేవ రెడ్డి గార్ల సమక్షంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు అంతిరెడ్డి సత్యనానాయణ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘ పెద్దలకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన మండల కమిటీగా ఉపాధ్యక్షులు సామ వెంకటరెడ్డి,బేతి దేవేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కట్ల జనార్దన్ రెడ్డి,కోశాధికారి మిర్యాల యాదగిరి రెడ్డి ,ప్రచార కార్యదర్శి చింతల సత్యనారాయణ రెడ్డి,కార్యదర్శులు సప్పిడి సతీష్ రెడ్డి,రావుల సంపత్ రెడ్డి,కళ్లెం రవీందర్ రెడ్డి,సామ ఉపేందర్ రెడ్డి,సామ శ్రీనివాస్ రెడ్డి ,ఏపురి మల్లారెడ్డి ,వనుకూరి అశోక్ రెడ్డి ,నూతన అధ్యక్షుడు అంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి , మాజీ అధ్యక్షులు సూది రెడ్డి జనార్దన్ రెడ్డి, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, యానాల వెంకటరెడ్డి,బొబ్బ మధుసూదన్ రెడ్డి,పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) నిర్మల్ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని యూనియన్ నాయకులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని యూనియన్ నాయకులు వివరించారు. అయినప్పటికీ అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో పాటు నివాస సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, ఈ విషయంలో ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు.ఈ నెల 25న జరిగే జిల్లా మహాసభల్లో జర్నలిస్టుల సమస్యలు, హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన అంశాలపై చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతులు వివరించారు. మహా సభలకు మాజీ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ ని ఆహ్వానం : ఈనెల 25వ తారీఖున నిర్వహించే తెలంగాణ స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ మహాసభలకు మాజీ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ ని కలిసి ఆహ్వానం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే–ఐజేయూ జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య, జాతీయ కార్యవర్గ సభ్యులు గాండ్ల రాజశేఖర్, జిల్లా కోశాధికారి వీ.ప్రశాంత్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ డి. యోగేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, పూసాల పోశెట్టి, వేణుగోపాల్,తన్వీర్, జిల్లా కార్యదర్శులు జల్ద మనోజ్, హనుమాన్లు, భోజా రెడ్డి, రాజేశ్వర్, డీఎస్ మధు, గంగాధర్, చంద్రశేఖర్, సాయిరాజ్ గౌడ్, శివరామకృష్ణ, ప్రసాద్,శ్రీనివాస్, భోజన్న, శ్రీనివాస్,వెంకటరమణ,కోడే మధు, ప్రశాంత్,ప్రభాకర్ రెడ్డి,లింగేశ్వర్,జహీర్,రమేష్,మల్లేష్,బ్రహ్మం,రాజన్న,ఇంథయే ఆలీ,ఉమేష్ గుప్తా, మధుకర్,తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలకు బంద్.. ప్రవేట్ పాఠశాలలో యథావిధిగా తరగతులు

ప్రజాపక్షం/ముత్తారం : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు బంద్ కొనసాగుతుండగా,పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని ఓ ప్రైవేట్ పాఠశాల మాత్రం ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ రెండో శనివారం పాఠశాలకు సెలవు అయినప్పటికీ యథావిధిగా తరగతులను నిర్వహిస్తోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నడుపుతుండటంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ విషయంపై సదరు ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్‌ను ప్రశ్నించగా, మండల విద్యాధికారి ఆదేశాల మేరకే తాము పాఠశాలను నడుపుతున్నామని చెప్పడం గమనార్హం.అయితే, ఇదే విషయంపై మండల విద్యాధికారి హరిప్రసాద్‌ను వివరణ కోరగా ఆయన ఈ ఆరోపణలను ఖండించారు. తాను ఏ ప్రైవేటు పాఠశాలకూ అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి, తన పేరును వాడుకుంటూ పాఠశాల నడుపుతున్న సదరు యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఉన్నతాధికారుల పేర్లను సైతం వాడుకుంటూ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ఈ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాధికారి తక్షణమే స్పందించాలని స్థానికులు,విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాల గుర్తింపుపై విచారణ జరిపి,కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణ ముందు శనివారం ఎస్ఐ రవి కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ చంద్రమౌళి మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రమాదాల బారి నుండి ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని,అతివేగం అనర్థాలకు దారితీస్తుందని హెచ్చరించారు.మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. వాహనాలకు సంబంధించిన సరైన ధృవపత్రాలు,డ్రైవింగ్ లైసెన్స్ ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏఎస్ఐ చంద్రమౌళి,పోలీస్ కానిస్టేబుల్ అశోక్, రమేష్,వెంకట్ రెడ్డి,రాజ్ కుమార్,అభిలాష్ తో పాటు వాహనదారులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

ప్రజాపక్షం/హనన్‌పర్తి: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆరోగ్య సేవలో ఎలాంటి నిర్లక్ష్యంవహించ కూడదని హనుమకొండ జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్‌అప్పయ్య ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి సూచించారు. శనివారం హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య హనుమకొండ న్యూశాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ,డి ఫ్యూటీ డి ఎంహెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి హనన్ పర్తి ఆప్ గ్రేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణారావు ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కరుణా పురం సబ్ సెంటర్‌ను, మడికొండలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించా రు.



నెహ్రూ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి

ప్రజాపక్షం/శాయంపేట : ఆధునిక నవ భారత నిర్మాణంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూది కీలకపాత్ర అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర సంగ్రామంలోను ప్రధాన మంత్రిగా నవభారత నిర్మాణంలో నెహ్రూ పాత్ర కీలకమైనదని, నెహ్రూ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మారేపల్లి రవీందర్ కుసుమ శరత్,బాసని ప్రకాష్, చింతల రవిపాల్, చిందం రవి, మారపల్లి కట్టయ్య, రవీందర్,ప్రపంచ రెడ్డి, శంకరాచారి,వరదరాజు చిరంజీవి, పత్తి శీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడే షైన్ కళాశాల స్కాలర్‌షిప్ టెస్ట్

ప్రజాపక్షం/హనుమకొండటౌన్: విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారి ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో షైన్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షైన్ స్కాలర్‌షిప్ ఎలిజిబిలిటీ టెస్ట్ నేడు నిర్వహించనున్నట్లు కళాశాల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు.10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యలో ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్ అందించేందుకు ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్ష ఆదివారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు హనుమకొండ బాలసముద్రంలోని షైన్ జూనియర్ కళాశాల సిఒ క్యాంపస్‌లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.10వ తరగతి చదువుతున్న, పూర్తిచేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని షైన్ విద్యాసంస్థల చైర్మన్ కోరారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలు, రిజిస్ట్రేషన్ల కొరకు 88866919 70,88 86691973 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి అండర్ -14 సెపక్తా క్రీడలు

ప్రజాపక్షం/జనగామ : జనగామ జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 సెపక్తా క్రీడలు శనివారం ముగిశాయి. రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాల నుండి వంద మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా క్రీడల్ని ప్రారంభించగా అంగరంగ వైభవంగా జరిగాయి. బాలికల విభాగంలో వరంగల్ ప్రథమ స్థానంలో నిలవగా నిజామాబాద్ ద్వితీయ స్థానంలో, మహబూబ్‌నగర్ తృతీయ స్థానంలో నిలిశాయి. బాలుల విభాగంలో నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో నిలవగా అదిలాబాద్ ద్వితీయ, మహబూబ్‌నగర్ తృతీయ స్థానంలో నిలిశాయి. విజేతలకు జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ కడకంచి బాలమని బహుమతులు ప్రధానం చేశారు. పలువురు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. జాతీయ స్థాయికి ఎంపికైన వారిలో బాలుర విభాగంలో కె రిషగ్యాన్, సిహెచ్ హరీష్, ఆర్ గణేష్, ఇమ్మానియల్, ఎస్ ప్రణన్, కె బేగందర్, కే రేవంత్‌కుమార్ ఉండగా బాలికల విభాగంలో దేవసోత్ స్వప్న, సేనావత్ శ్రీవిద్య, అంజని సాత్విక, టి త్రివేణి, స్నేహకుమారి, మాలోతు నందిని, మంద రుత్విక, పి రిషిత ఉన్నారు. మూడు రోజుల పాటు జరిగిన క్రీడలకు ఏర్పాట్లు చేసిన వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఎస్ఓ నరసింహారావు, విద్యా శాఖ ఎడి శ్రీనివాస్, ఎస్టిఎఫ్ జిల్లా కార్యదర్శి గోర్‌సింగ్, పరిశీలకులు హరికృష్ణ, సెపక్తా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నిర్వహణ కమిటి వాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ప్రజాపక్షం/ములుగు: ములుగు మండలం దే వగిరిపట్టణంలోని మై నారిటీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.